## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:137 | volume: 1, Issue:137 | సోమవారం 15 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## భారత్‌పై టారీఫ్స్ ఎఫెక్ట్
# ట్రంప్ బాటలో మెక్సికో




**న్యూఢిల్లీ :** దిగుమతి సుంకాల విషయంలో అగ్రరాజ్యం అమెరికా అనుసరించిన విధానాన్నే ఇప్పుడు మెక్సికో కూడా అనుసరించబోతోంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లేని దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీగా టారీఫ్‌లు పెంచేందుకు మెక్సికో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లుకు మెక్సికన్ సెనెట్ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం భారత్‌కు నేరుగా ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపిన ఈ బిల్లుతో భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు ఆసియా దేశాల నుంచి వచ్చే దాదాపు 1,400 రకాల ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు భారీగా పెరగనున్నాయి. ఈ టారీఫ్‌లు కనీసం 5 శాతం నుంచి గరిష్టంగా 50 శాతం వరకు ఉండనున్నట్లు మెక్సికో ప్రభుత్వం వెల్లడించింది. ఈ పెంపు కారణంగా ఆయా దేశాల నుంచి వచ్చే దిగుమతి బిల్లులు మరింత భారంగా మారనున్నాయి.నిఈ బిల్లుపై మెక్సికో సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో 76 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా, కేవలం ఐదుగురు మాత్రమే వ్యతిరేకించారు. దీంతో మెజారిటీ మద్దతుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. సెనెట్ ప్రకటన ప్రకారం ఈ కొత్త దిగుమతి సుంకాలు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. భారత్‌కు సంబంధించి చూస్తే, మెక్సికోకు ఎగుమతి చేస్తున్న అనేక రంగాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా తయారీ రంగం, ఆటో భాగాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, వినియోగ వస్తువులపై టారీఫ్ పెంపు భారం పడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో భారత ఎగుమతిదారులు కొత్త సవాళ్లను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది.నిఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు సమాచారం. మెక్సికో నిర్ణయానికి ప్రతిస్పందనగా దౌత్య, వాణిజ్య స్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదానిపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో టారీఫ్ యుద్ధాలు మళ్లీ ఊపందుకుంటున్నాయన్న సంకేతంగా మెక్సికో తాజా నిర్ణయం మారిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఈ-కేవైసీ తప్పనిసరి డిసెంబర్ 31లోపు పూర్తి చేయకపోతే
# రేషన్ కోటా నిలిపివేత




**హైదరాబాద్ :** రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రేషన్ కార్డుల్లో నమోదైన ప్రతి సభ్యుడు ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు రేషన్ కోటాను నిలిపివేస్తామని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ, ఇంకా చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ పూర్తయిన వారికే రేషన్ సరఫరా చేస్తామని, లేదంటే రేషన్ నిలిపివేత తప్పదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో రేషన్ కార్డుదారుల్లో ఆందోళన నెలకొంది. రెండేళ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఇంకా పూర్తి స్థాయిలో అప్‌డేట్ జరగలేదని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31లోపు మిగిలిన వారంతా తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు దాటితే రేషన్ కోటా రద్దు చేస్తామని హెచ్చరించడంతో రేషన్ డీలర్లు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గడువును మరికొంత కాలం పొడిగించాలని పలువురు కార్డుదారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ-పాస్ యంత్రాల్లో కొందరి బయోమెట్రిక్ వేలిముద్రలు నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. సాంకేతిక లోపాల కారణంగా వేలిముద్రలు పడకపోతే తమ తప్పేం అవుతుందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.నిమరోవైపు రాష్ట్రంలో ఇటీవల మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుదారులకు ఇంకా సంక్షేమ పథకాలు అందడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నప్పటికీ, కొత్త కార్డుదారులకు ఇవి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయన ప్రజలతో కలిసి క్యూలో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు. ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు వేయడం ద్వారానే గ్రామ పాలన బలోపేతమవుతుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి పాలనలో పంచాయతీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండో విడత పంచాయతీ ఎన్నికలు వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల మధ్య పోలింగ్ జరుగుతుండగా, గ్రామీణ ప్రజలు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడమే లక్ష్యంగా ప్రజలు ముందుకు రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఉప్పుల మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్
# అండగా నిలుస్తుంది



**సూర్యాపేట :** కాంగ్రెస్ శ్రేణుల దాడిలో మృతి చెందిన తుంగతుర్తి నియోజకవర్గం లింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మల్లయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కేవలం పంచాయతీ ఎన్నికలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతగా భయపడుతోందని ఎద్దేవా చేశారు. రెండేళ్ల పాలనలో అద్భుతాలు చేశామని, రుణమాఫీ, ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చామని కాంగ్రెస్ చెబుతున్న మాటలు నిజమైతే, ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన 420 హామీలు అమలు చేసి ఉంటే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారని వ్యాఖ్యానించారు. వైఫల్యాల భయంతోనే కాంగ్రెస్ నేతలు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు తాము అధికారంలో ఉన్నా ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలకు పాల్పడలేదని గుర్తు చేశారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా దిక్కుమాలిన రాజకీయాలు మానుకుని ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.నిబీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు కొనసాగితే తాము కూడా తిరగబడక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణలో ఇలాంటి హింసాత్మక రాజకీయ సంస్కృతి గతంలో లేదని, ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. మల్లయ్య మృతి చెందిన వెంటనే రావాలనుకున్నా, ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతోనే ఆలస్యం చేశానని కేటీఆర్ తెలిపారు. మల్లయ్య కుటుంబానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కవ్వింపు చర్యలను ఎదుర్కొని సుమారు 50 శాతం సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ శిరస్సు వంచి అభినందనలు తెలిపారు. ప్రజలంతా కేసీఆర్ పాలన కోసం, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..




**చెన్నై :** రైలు ప్రయాణికుల సౌకర్యాలను మరింత పెంచే దిశగా భారతీయ రైల్వేలు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఏసీ కోచ్‌లకే పరిమితమైన బెడ్‌షీట్లు, దిండ్లు వంటి సౌకర్యాలను ఇకపై నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌ల ప్రయాణికులకు కూడా అందించనున్నారు. ఈ మేరకు దక్షిణ రైల్వే శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఎయిర్ కండిషన్ లేని స్లీపర్ కోచ్‌లలో ప్రయాణించే వారు నామమాత్రపు రుసుము చెల్లిస్తే బెడ్‌షీట్లు, దిండ్లు, దిండు కవర్‌లను పొందవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఈ సౌకర్యం ఏసీ కోచ్‌ల ప్రయాణికులకు మాత్రమే ఉండేది. ఇప్పుడు రైల్వేలు ప్రకటించిన ధరల ప్రకారం పూర్తి సెట్ (ఒక బెడ్‌షీట్, దిండు, దిండు కవర్) కోసం రూ.50 చెల్లించాలి. బెడ్‌షీట్ మాత్రమే కావాలంటే రూ.20, దిండు మరియు దిండు కవర్‌కు రూ.30గా నిర్ణయించారు. ఈ ధరలు సాధారణ ప్రయాణికులకు భారం కాకుండా నిర్ణయించినట్లు రైల్వే వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త సౌకర్యం 2026 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. తొలి దశలో దక్షిణ రైల్వే పరిధిలోని 10 ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఈ సేవను ప్రారంభించనున్నారు. ప్రయాణికుల నుంచి వచ్చే స్పందనను బట్టి భవిష్యత్తులో ఈ సదుపాయాన్ని మరిన్ని రైళ్లకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## సిడ్నీ బాండీ బీచ్‌లో కాల్పుల కలకలం



**సిడ్నీ :** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో కాల్పుల కలకలం రేగింది. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన బాండీ బీచ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో కనీసం 10 మంది మృతి చెందినట్టు స్థానిక మీడియా సమాచారం అందిస్తోంది. ఘటన అనంతరం పోలీసులు అప్రమత్తమై బాండీ బీచ్ పరిసర ప్రాంతాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రజలు అటువైపు రావద్దని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటల 45 నిమిషాల సమయంలో బాండీ బీచ్‌లో పలువురిపై కాల్పులు జరిగాయని సమాచారం అందడంతో న్యూ సౌత్ వేల్స్ అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఇది ఇంకా కొనసాగుతున్న ఘటనగా పోలీసులు పేర్కొంటూ, సమీప ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. నల్ల దుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బాండీ బీచ్‌లోని ఒక వంతెన వద్ద కాల్పులు జరిపినట్టు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కార్యాలయం స్పందించింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రజలు పోలీసుల సూచనలను కచ్చితంగా పాటించాలని కోరింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత ఎన్నికల ప్రక్రియ

**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నెన్నెల మండలం మైలారం, గుండ్ల సోమవారం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చిత్తాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2వ విడతలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూరు, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. 2వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 1 లక్షా 37 వేల 382 మంది ఓటర్లు ఉండగా, 1 లక్ష 8వేల 808 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 79.2 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన జరగనున్న 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అలీరాజ్ పెట్ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ కు ఘన సన్మానం

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం అలీరాజ్ పెట్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన రాచమల్ల ఎల్లేష్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు గంధమల్ల తిరుపతి మాట్లాడుతూ అలీరాజ్ పెట్ సర్పంచ్ గా గెలుపొందిన రాచమల్ల ఎల్లేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆక్షించారు, రజక సంఘం నాయకులు ఈశ్వర్,బాలకృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.




## పాములపర్తి సర్పంచ్ దుబ్బాసి బాలకిషన్ కు ఘన సన్మానం

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన దుబ్బాసి బాలకిషన్, ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు, మాట్లాడుతూ పాములపర్తి సర్పంచ్ గా గెలుపొందిన దుబ్బాసి బాలకిషన్, ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆక్షించారు, ముదిరాజ్ సంఘం నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



## పులిమడుగు, అందుగులపేట గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఇంటింటా ప్రచారం

**మందమర్రి, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి):**మండలంలోని పులిమడుగు, అందుగులపేట గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ధరావత్ నందిని, ముత్యం రమ లను గెలిపించాలని ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు నీలయ్యలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని పులిమడుగు, అందుగులపేట సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. పులిమడుగు గ్రామంలో దాదాపు రోడ్లు, డ్రైనేజీల కొరకు కోటి 45 లక్షల వరకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మంజూరు చేయడం జరిగిందని, మంత్రి వివేక్ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళ అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, కనకంరాజు, మాయ తిరుపతి, రమేష్, క్రాంతి, సురేష్, రాజు, చోటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామ 4 వ వార్డు సభ్యులుగా పోతూ భూలక్ష్మి గెలుపు

**బెజ్జంకి, డిసెంబర్ 14(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని గుగ్గిళ్ల గ్రామంలో రెండవ విడత స్థానిక ఎన్నికల్లో నాలుగవ వార్డ్ మెంబర్ గా పోతు భూలక్ష్మి శ్రీనివాస్ తమ సమీప అభ్యర్థి కుంభం తిరుపతి పై వార్డు సభ్యులుగా గెలపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోతూ భూలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు నాకు ఈ యొక్క అవకాశం కల్పించెందుకు కృషి చేసిన వార్డు సభ్యులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ,మన వార్డును అన్ని రకాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.



## దుబ్బాక శాసనసభ్యులు(ఎం ఎల్ ఏ ) కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట పోలీసులపై చేసిన ఆరోపణలను సిద్దిపేట పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తోంది...




**–రవీందర్,నిఅసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్నిసిద్దిపేట డివిజన్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, ( మన వార్త ప్రతినిధి )**దుబ్బాక శాసనసభ్యులు(ఎం ఎల్ ఏ ) కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట పోలీసులపై చేసిన ఆరోపణలను సిద్దిపేట పోలీస్ శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసులు అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తూ, మిగతా అభ్యర్థులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారనే ఎమ్మెల్యే వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం, అవాస్తవం అని తెలియజేయడమైనది.నిగ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళిని (ఎలక్షన్ కోడ్) ఉల్లంఘించిన సంఘటనలపై ఓటర్లను ప్రలోభపెట్టిన అంశాలపై అందిన ఫిర్యాదుల మేరకు సిద్దిపేట పోలీసులు చట్టపరంగా మాత్రమే కేసులు నమోదు చేయడమైనది. ఈ కేసుల నమోదులో ఎవరిపైనా ఎటువంటి పక్షపాత ధోరణిని ప్రదర్శించలేదు. పోలీసులకు అందిన సమాచారం, సరైన సాక్ష్యాధారాల ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకోవడం జరిగింది.నిపోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య రక్షణకే కట్టుబడి ఉంటుంది ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేయడమైనది.గ్రామ పంచాయితీ ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి దుబ్బాక నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నియమావళిని ఉల్లంగించిన వారిపై (50) ఎలక్షన్ కేసులు, (14) అక్రమ మద్యం నిల్వల కేసులు నమోదు చేసి, 491.38 లీటర్ల మద్యం, =o. 1,30,400/- నగదు, 32 వాహనాలను జప్తు చేయడం జరిగినది.నిఈ చర్యలన్నీ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగాలనే లక్ష్యంతోనే తీసుకున్నామని తెలియజేస్తున్నాము. ప్రజలు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీస్ శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయడమైనది.నిదుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్, రెడ్డి సిద్దిపేట పోలీసులపై చేసిన నిరాధారమైన ఆరోపణలు, పోలీసు శాఖ ప్రతిష్ఠకు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, భవిష్యత్తులో ఎమ్మెల్యే కానీ, మరెవరైనా కానీ, సిద్దిపేట పోలీసులపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తూ, నిరాధారమైన ఆరోపణలు చేసిన పక్షంలో, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేడమైనది.

## ములకలపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం, ములకలపల్లి, డిసెంబర్ 14. ( మన వార్త ప్రతినిధి).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, ఐ.ఏ.ఎస్. ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లు, భద్రతా చర్యలు, కౌంటింగ్ సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించారు. బ్యాలెట్ బాక్సుల తెరవడం నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల నమోదు వరకు ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులతో పాటు ఎన్నికల సంబంధిత విభాగాల సిబ్బంది, భద్రతా బలగాలు కౌంటింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించారు. కౌంటింగ్ నిర్వాహణ కోసం జిల్లా ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# సాయి ఆశ్రమానికి గ్లిజార్ అందజేత..



**జమ్మికుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**మానసిక విద్యార్థుల కోసం ఆశ్రమానికి గ్లీజర్ ను అందజేశారు.నిజమ్మికుంట మండల్ కేశవాపూర్ గ్రామానికి చెందిన మిరిపాల తిరుపతిరావు జ్యోతి దంపతుల కుమారుడు మిరిపాల మనోజ్ రావు 23 పుట్టినరోజు సందర్భంగా 10,000 రూపాయల విలువ గల గ్లిజార్ నీ ఆశ్రమానికి అందజేశారు.దివ్యాంగ విద్యార్థులకు రోగ నిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుందని చల్లటి నీళ్లు దివ్యాంగ విద్యార్థులకు పడవని, గ్లిజర్ ను ఆశ్రమానికి అందించి, వేడి నీటి సౌకర్యాన్ని కల్పించిన మిరిపాల మనోజ్ రావు కి పేరెంట్స్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.ని ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన బిఆర్ఎస్ నాయకులు టంగుటూరి రాజకుమార్ మాట్లాడుతూ ఎన్నో ఒడి,దుడుకులను, దాటుకుంటూ దాతలను అందరినీ ఆశ్రమానికి ఆహ్వానిస్తూ,అందరిని కలుస్తూ,ని దివ్యాంగ పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ, ఉన్న బుచ్చి రాములు కు అన్ని రకాలుగా చేదోడు,వాదోడుగా ఉంటామని ఆశ్రమానికి సహకరిస్తామని,ని ఆశ్రమానికి గ్లిజార్ అందజేసిన మురిపాల మనోజ్ రావుకు మా ధన్యవాదాలు తెలిపారు.ని ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు టంగుటూరి రాజకుమార్,ఒజ్జ.శ్రీనివాస్, మిరిపాల మనోజ్ రావు ,పేరెంట్స్ కమిటీ సభ్యులు అయిత మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

**–పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్...**

**మంచిర్యాల, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ తాళ్ళగురిజాల, నెన్నెల, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు పై అధికారులతో సమీక్షించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, నేన్నెల ఎస్ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ ప్రతిష్ట పెంచినందుకు ప్రతి కార్యకర్తకు అభినందనలు



**–ఈ విజయం ప్రతి కార్యకర్తకు అంకితం...**

**–లింగాల కమల్ రాజు...**

**మధిర డిసెంబర్14( మన వార్త):**మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయములో నూతన బిఆర్ఎస్ సర్పంచులను అభినందించి..సన్మానించిన లింగాల కమలరాజు.నినిమధిర మండలములో నూతనముగా బిఆర్ఎస్ సర్పంచ్ లుగా గెలుపొందినటువంటి జాలిముడి సర్పంచ్ శీలం కోటేశ్వరి భర్త : కృష్ణారెడ్డి ఉపసర్పంచ్ : యరమల మానస భర్త: సైదిరెడ్డి,రొంపిమళ్ళ సర్పంచ్ బాజినేని మల్లేశ్వరి భర్త :అంజనేయులు ఉప సర్పంచ్ తల్లపురెడ్డి నాగేంద్ర భర్త శ్రీనివాస్ రెడ్డి రాయపట్నం సర్పంచ్ కంచం గోపి మాటూరు సర్పంచ్ రాయబారపు పుల్లారావు వైస్ సర్పంచ్ పడిగల రమాదేవి గార్లను ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన వార్డు సభ్యులను అభినందించి సన్మానించిన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, మధిర నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు. నినిఈ కార్యక్రమంలో మధిర మండల మరియు పట్టణ పార్టీ నాయకులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా దూసుకుపోతున్న పందిల్ల సర్పంచ్ అభ్యర్థి తోడేటి రమేష్



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తోడేటి రమేష్,బరిలో నిలిచి గ్రామ ప్రజల మన్నేనలు పొందుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు.ఈ సందర్భంగా రమేష్,మాట్లాడుతూ గత సర్పంచ్ గా ఉన్న కాలంలో పందిల్ల గ్రామంలో ప్రతి వీధిలో వెలుగులు వెలిగాయని త్రాగునీరు లేని ఇండ్లకు నీటి ప్రవాహం చేరిందన్నారు.చెత్త కాలుష్యానికి చెక్ పెట్టి శుభ్రతను పెంచామని,గ్రామంలోని ప్రతి కుటుంబం సంతోషంలో భాగస్వాములయ్యామన్నారు.పందిల్ల ఒకప్పుడు వెనుకబడిన గ్రామమని ఇప్పుడు చుట్టుప్రక్కలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.నిరుపేదల కు చేయూతనివ్వడం,ఆపద సమయములో ప్రజలకు ముందుండముతొ గెలుపు దిశగా దూకుపోతున్నారు.గత అభివృద్ధిని చూసి గ్రామ ప్రజలు మళ్ళీ అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని గెలిపించాలని కోరారు.అర్హులైన వాళ్ళ కి రేషన్ కార్డులు, వివిధ పెన్షండ్లు, ప్రభుత్వ ఇండ్లు ఇప్పిస్తామన్నారు.పందిల్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.

## గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గా గుగ్గిళ్ల మల్లయ్య



**బెజ్జంకి, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో 2వ విడద గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుగ్గిళ్ల మల్లయ్య తమ సమీప ప్రత్యర్థిపై సుమారు 5 ఓట్ల మెజారిటీ తో గుగ్గిళ్ల మల్లయ్య గెలుపొందారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ నన్ను సర్పంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధి పాటుపడుతానని గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా వాతావరణంలో కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 14 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూరు, వేమనపల్లి మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సండే స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**-డోర్నకల్ డియాసిస్ సెక్రటరీ వీంపర్తి విశ్వం...**

**మధిర డిసెంబర్14( మన వార్త):**మధిర స్థానిక సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో సండే స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ డయాసిస్ సెక్రటరీ వీంపర్తి విశ్వం,గ్రూప్ చైర్మన్ ఏ. ఆమేష్, మధిర పాస్టరేట్ చైర్మన్ శాంతరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నిప్రార్థనల మధ్య శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి, సండే స్కూల్ ద్వారా చిన్నారులకు ఆధ్యాత్మిక బోధనలు, నైతిక విలువలు అందించడమే లక్ష్యంగా ఈ భవనం నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. సండే స్కూల్ నిర్మాణం పూర్తయితే పిల్లల భవిష్యత్‌కు ఇది దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నిఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు, పాస్టర్ సెక్రటరీ,ట్రెజరీ,సంఘ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## బల్లు నాయక్ తండా సర్పంచ్ అభ్యర్థిగా లావుడ్య రూప్ సింగ్



**-జాయితీ నిస్వార్థ సేవకు పట్టం కట్టండి...**

**-అభివృద్ధి సమాజసేవ నిత్యం ప్రజలతో మమేకం...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం బల్లు నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో బరిలో నిలిచారు.ఈ సందర్భంగా అభ్యర్థి రూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ గతంలో మీర్జాపూర్ సర్పంచ్ గా పని చేశానని ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా చేశానని ఉమ్మడి మీర్జాపూర్ గ్రామ సర్పంచిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆనాటి ప్రభుత్వ సహకారంతో బోర్లు వేయించడం మంచినీటి బావి తవ్వించడం కేశవాపూర్ రోడ్డు నిర్మించడం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం, గ్రామస్తుల సహకారంతో ఆనాటి ఎంపీ రాజేశ్వర సహకారంతో 70 వేల రూపాయల వ్యయంతో 25 బోర్లు కుమ్మరి కుంట బోరు కుమ్మరివాడలో వాటర్ ట్యాంకు 12 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు.మళ్ళీ బల్లు నాయక్ తండా సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ గా పోటీలో ఉన్నానని భారీ మెజార్టీతో ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ఒక నెలలో దుర్గామాత సన్ సేవాలాల్ టెంపుల్ ల భూమి పూజ నిర్మాణం చేస్తానని అంతేకాకుండా నూతన గ్రామపంచాయతీ నిర్మాణాన్ని మంత్రి సహకారంతో 20 లక్షల వ్యయంతో నిర్మిస్తానని మరియు వంగరామయ్య పల్లె నుండి కేశపూర్ వరకు డాంబర్ రోడ్ వేయిస్తారని గట్ల నర్సింగాపూర్ నుండి లక్కాకులమ్మ గుట్ట వరకు రోడ్డును ఎంత కష్టమైనా నిర్మిస్తానని రైతులకు వ్యవసాయ బావి దగ్గర రెండు వంతెనలు నిర్మిస్తానని అందులో కట్టకింద వాగు బోడగుట్ట బ్రిడ్జిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా గ్రామ తండాలలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు పోలీస్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా ఇస్తారని గ్రామ ఆంజనేయస్వామి ఆలయాన్ని 25 లక్షల రూపాయల వ్యయంతో మంత్రి సహకారంతో నిర్మాణం చేస్తానని తండా ప్రజలు రాత్రి సమయంలో వైద్యం అవసరం అయితే చాలా ఇబ్బంది పడుతున్నారు అందుకుగాను బల్లి పడిపోయినా అనే మాట బళ్ళునాయక్ తండాకు ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయిస్తానని అంతేకాకుండా హుస్నాబాద్ నుండి ఆలేరు జనగాం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తానని వాగ్దానం చేశారు నా ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి ప్రజలంతా నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామ ప్రజలకు సేవకుడిలా పనిచేసి 24 గంటలు అందుబాటులో ఉంటాననితెలియజేశారు.

## రెండో విడత సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి) డిసెంబర్ 14:**కొత్తగూడెం విద్యానగర్, ఎన్‌కే నగర్, రామాంజనేయ కాలనీ, గ్రామపంచాయతీలలో నిర్వహించిన రెండో విడత సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి.నిపోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో మెడికల్ కిట్ అందుబాటులో ఉంచడం వల్ల ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. పోలీసు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించడంతో ఓటింగ్ శాంతియుత వాతావరణంలో పూర్తయింది.

## దహన సంస్కారాలకు 30వేల ఆర్థికసాయం అందజేత



**-మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాన్ని అదుకుందాం అని సోషల్ మీడియా ద్వారా కొరగానే గొప్ప మనస్సుతో స్పందించిన దాతలునిలిచ్చె వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**వేములవాడ డిసెంబర్ 14 (మన వార్త )**చందుర్తి మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన మ్యాడారం మురళి కమ్మరి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో ఆనిరుపేద కుటుంబానికి పెద్దఆపత్తు వచ్చిపడిందని, అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో దహన సంస్కారాలకు కూడా చేతిలో డబ్బులు లేక ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబం నేడు ఉదయం దహన సంస్కారాలు జరగ నున్నాయని వారి సన్నిహితులు ట్రస్టు వారికి సమాచారం అందించి మీ ట్రస్టు ద్వారా సహకారం అందించండి కోరడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేయడంతో దాతలు వెంటనే స్పందించి అందించిన సహకారం ఆదివారం కిష్టంపేట గ్రామానికి వెళ్లి బాధితుని భార్య వనజకు 30వేల రూపాయలు అంద జేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా దాతలు నిరుపేద కుటుంబానికి ధన రూపేణా గాని నిత్యావసర వస్తు రూపేణా అందించే వారు ట్రస్టుకు అందిస్తే వారి కుటుంబానికి అందించడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. నిఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, కిష్టంపేట సర్పంచ్ దేవరాజు, సత్తిరెడ్డి, కరీం, బోనాల లక్ష్మారెడ్డి, రఘుపతి, శ్రీనివాస్, నారాయణ, సంజీవ్, ముత్తయ్య, రాజారాం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్ పరిశీలన



**-ఇల్లంతకుంట, వల్లంపట్ల, సారంపల్లిలో సందర్శన...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ - 14** ఇల్లంతకుంట/తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల్లో భాగంగా పలు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట మండల కేంద్రం, వల్లంపట్ల, తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందర్శించారు.నిఅధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓలు శశికళ, లక్ష్మీనారాయణ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు

## వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ - 14**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో డీపీఓ షరీఫుద్దిన్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు (మూడవ దశ) ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు గాను సెక్షన్ 163



**-ఎస్ ఎం విజయ్ కుమార్, ఐపిఎస్ నిసిద్దిపేట పోలీస్ కమిషనర్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు (మూడవ దశ) ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు గాను సెక్షన్ 163( బి ఎన్ ఎస్ ఎస్ )2023 అమలు చేయడమైనది,తేదీ: 15-12-2025 సాయంత్రం 05:00 గంటల నుండి తేదీ: 18-12-2025 ఉదయం 07:00 గంటల వరకు అమలులో ఉంటుంది.నిశాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, కర్రలు, లాఠీలు, రాళ్లు, కొడవళ్ళు, గొడ్డళ్ళు మరియు ఇతర ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటాన్ని పై తెలిపిన చట్టం ద్వారా నిషేధించబడింది.నిఈ ఆంక్షలు ముఖ్యంగా అక్కన్నపేట, చేర్యాల, దూల్మిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమరవెల్లి, కొండపాక, కుకునూరుపల్లి, మద్దూర్ మండలాల పరిధిలో అమలులో ఉంటాయి.నిఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది, నిజమైన అంత్యక్రియల ఊరేగింపులు చట్టబద్ధంగా అనుమతి పొందిన ఇతర నిజమైన ఊరేగింపులు లేదా కార్యక్రమాలకు ఈ ఆంక్షలలో మినహాయింపు ఉంటుంది.నిపై నిబంధనలు ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా చట్టం ప్రకారం ప్రాసిక్యూట్ చేసి శిక్షార్హులుగా పరిగణించబడుతుందని ప్రజలకు తెలియజేయడమైనది.

## నూనె చిన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ భావండ్ల మంజుల మధు



**కల్వకుర్తి. డిసెంబర్ 14. మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 21వ వార్డులో అనారోగ్యంతో మరణించిన నూనె చెన్నమ్మ కుటుంబానికి భరోసా కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ భావండ్ల మంజుల మధు. ఆమె చనిపోయిన విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆయన ద్వారా అనారోగ్యంతో మరణించిన నూనె చెన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ జ్యోతి యువ జన సంఘం సభ్యులు కల్వకుర్తి రియల్ ఎస్టేట్ అధ్యక్షులుబండారి శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్.పోలా ప్రవీణ్ కుమార్. ఆంజనేయులు గౌడ్ ఆనంద్ రాజేష్ వంశీ యాదవ్ అనిల్ గౌడ్ రమేష్ యాదవ్ రామకృష్ణ మహేష్ వెంకటేష్ హరికృష్ణ.యువ జ్యోతి యువజన సంఘం సభ్యులు భావండ్ల మధు కి ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి అభ్యర్థులను గెలిపించండి..




**జమ్మికుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**పంచాయితీ ఎన్నికల బరిలో బిజెపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.ఆదివారం జమ్మికుంట, హుజురాబాద్ మండలాల్లో ప్రచారం చేశారు. నాగంపేట, బిజిగిరిషరీఫ్,విలాసాగర్, సైదాబాద్,జగ్గయ్యపల్లి,మాచనపల్లి,మడిపల్లి,శాలపల్లి - ఇందిరానగర్, రాంపూర్,పోతిరెడ్డిపేట, తుమ్మనపల్లిని గ్రామాల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.గతంలో నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేశానని చెప్పారు. బీ జె పి అభ్యర్థులను గెలిపించండి గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం

**ఇళ్ళందకుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.నిఆదివారం ఇళ్లళందకుంట మండల పరిధిలోని మల్లన్నపల్లి, రాచపల్లి, వంతడుపుల, నిగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు,చప్పుళ్ళతో,మంగళహారతులతో,బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు.అనంతరంనివొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రధానంగా,పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు వెళ ్నామని,నిఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్నిఅభ్యర్థులను ఓటేస్తే గ్రామాలఅభివృద్ధికి నిధులు వరదలా వస్తాయని,ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం తప్ప ఏం చేయడంలేదని,అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో ఉన్న సమస్యలను, అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని దీని బట్టి పని చేసే వారు ఎవరో మాయమాటలు చెప్పే వారెవరో అర్థం అవుతుందని అన్నారు.ఓడినా,గెలిచినా ప్రజల పట్ల ఉంటామని,నికాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు.నిఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుగ్గిళ్ళ గ్రామ ఉపసర్పంచ్ గా దుగ్యాని లావణ్య- మోహన్



**బెజ్జంకి, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ అభ్యర్థిగా దుగ్యాని లావణ్య మోహన్ వార్డు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దుర్గాని లావణ్య మోహన్ మాట్లాడుతూ వార్డు సభ్యులందరూ కలిసి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఉన్నత చదువులు చదువుకున్న యువకుడిని- గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**-గ్రామంలో మినరల్ వాటర్, బీసీ కాలనీ వాగుపై బిడ్జి ఏర్పాటు చేస్తా...**
**-గ్రామాభివృద్ధికి బాండు పేపర్ వ్రాసిచ్చిన అభ్యర్థి...**
**-జిల్లెల్లగడ్డ గ్రామ సర్పంచ్ అభ్యర్థి లావుడ్యా రవీందర్...**



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా జిల్లెల్లగడ్డ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి లావుడ్యా రవీందర్ ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదువుకొని ప్రరిశ్రామిక కంపెనీలలో పనిచేస్తూ కష్టపడుతు పారిశ్రామిక కంపెనీ నిర్వహిస్తూ జన్మనిచ్చిన గ్రామం వెనుకపడి పోవడంతో ఎవరు కూడా అభివృద్ధి చేయక పోవడముతో బాధతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సకల్పంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానన్నారు.తన ప్రత్యార్థులు ఎన్ని ఇంబందులు పెట్టిన, కేసులు పెట్టిన బయపడనన్నారు.మూడు నెలల ఒకసారి గ్రామసభ నిర్వహిస్తామని, గ్రామ పంచాయితీ నిధుల వివరాలు తెలియజేస్తానన్నారు.ప్రతి ఖర్చుల వివరాలు నోటీసు బోర్డుపై ఉంచుతానన్నారు. తాను జీతం తీసుకొనని అజీతాన్ని పేద పిల్లల చదువుకు వినియోగిస్తానన్నారు.గ్రామంలో మినరల్ ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేస్తానన్నారు.గ్రంధాలయం ఏర్పాటు చేయడం, బీసీ కాలనిలో వాగుపై రాకపోకలకు బ్రిడ్జి ఏర్పాటు చేస్తానన్నారు.వైఫై ఏర్పాటు చేయడం,కమ్యూనిటీ హల్ కట్టిస్తానని తెలిపారు. పారదర్శక పాలన,రైతు సంక్షేమం,సంక్షేమ పథకాలు, గ్రామభివృద్ధి మౌలిక వసతులు, స్వచ్ఛ హరిత, విద్య, యువత అభివృద్ధి చేస్తానన్నారు. మీ నమ్మకం నా బాధ్యత మెరుగైన జిల్లెలగడ్డ గ్రామం కోసం కలిసికట్టుగా ముందుకు పోదామన్నారు. గ్రామంలో దేవాలయాలు, బతుకమ్మ ఘాట్ స్వంత ఖర్చులతో నిర్మిస్తానన్నారు.తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతొ గెలిపించాలన్నారు.క్రిస్టియన్ల కొరకు చర్చి నిర్మాణం చేస్తామని గిరిజనుల ఆరాధ దైవం గుడి నిర్మిస్తామన్నారు.అభివృద్ధి చేయడానికే వచ్చానని గ్రామ అభివృద్ధి చేస్తానన్నారు.అభివృద్ధి పనులు చేయడానికి బండ్ పేపర్ పై వ్రాసి సంతకం చేసి గ్రామస్తులకు ఇచ్చారు. పనులు చేయని యెడల ఏడు నెలల్లో రాజీనామా చేస్తానన్నారు.

# పాములపర్తి సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ కు ఘన సన్మానం




**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14, (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన దుబ్బాసి భవాని, బాలకిషన్, ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన మర్కుక్ మండలం పాములపర్తి విద్యానగర్ కాలనీ యూత్, మాట్లాడుతూ పాములపర్తి సర్పంచ్ గా గెలుపొందిన దుబ్బాసి భవాని, బాలకిషన్, ను మర్యాద పూర్వకంగా కలిసి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆక్షించారు, పాములపర్తి విద్యానగర్ కాలనీ యూత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




**మధిర డిసెంబర్14( మన వార్త)** ప్రతి ఒక్కరు పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా అనాధ ఆశ్రమంలో పేదలకు అన్నదానం చేయండి అని అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు అన్నారు నిమధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో జమ్ముల కోటేశ్వరరావు మనవరాలు లక్ష్మీ నైనిక మొదటి పుట్టినరోజు సందర్భంగా జమ్ముల కావ్య,అల్లుడు సాయి కిరణ్ ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని నిస్సి హరిణి ఆధ్వర్యంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అనాధలకు, వృద్ధులకు,మతిస్థిమితం లేని వారికి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.నిఈ సందర్భంగా మధిరసేవాసమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలు నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం జరిగిందన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు,సామినేని రామనాథం, చెడే రామ కోటేశ్వరరావు,వందనపు శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్,దాచేపల్లి రాము,బాణాల శంకరాచారి, రాధాకృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విజయోత్సవ ర్యాలీ...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ లో ఎన్నారై చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థి దురగపతి పై భారీ మెజార్టీతో విజయం సాధించారు, చంద్రశేఖర్ విజయం సాధించడంతో మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు, గ్రామస్తులు మిత్రులు బంధువులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కంచర్ల చంద్రశేఖరను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు పటాకులు కాలుస్తూ సంబరాలలో మునిగితేలారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం గ్రామస్తుల విజయమని ముఖ్యంగా యువత మహిళలు పెద్దమనుషుల తోనే విజయం సాధించడం జరిగిందని, ఆయన అన్నారు లక్షల్లో వేతనం ఉన్న కేవలం గ్రామ సేవకే రావడం జరిగిందని తన భర్త విజయం గ్రామస్తుల విజయమని గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుచుకోవాలని విజయం సాధించిన చంద్రశేఖర్ సతీమణి నేత్ర తెలిపారు.

# కొరివి పల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్



**చిన్న శంకరంపేట డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ తన స్వగ్రామమైన కొరివి పల్లి లో తన సతీమణి శివానితో కలిసి వచ్చి పోటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులే ఎక్కువగా గెలవడం జరుగుతుందని మొదటి విడతలో మొత్తం క్లీన్ చీప్ ఇవ్వడం జరిగిందని రెండో విడుదల కూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలవబోతున్నారని ఆయన తెలిపారు, ఓటు హక్కు ఉన్నవారు ప్రతి ఒక్కరు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు, ఎమ్మెల్యేగా తను ఎంత బిజీగా ఉన్నా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**చిన్న శంకరంపేట డిసెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో మొత్తం 28 గ్రామ పంచాయతీలలో నేడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ కూడా ఎలాంటి అమాంజనేయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.


# ప్రజల ఓటు దెబ్బతో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి




**-రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యం....**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**జమ్మికుంట, డిసెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు శాపాలుగా మారాయని హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి వసుళ్ళకు పాల్పడుతూ రాష్ట్ర అభివృద్ధిని దయనీయంగా మార్చిందని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాల లో అభివృద్ధి తిరోగమనం దిశగా మారింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి రైతులకు కనీసం యూరియా బస్తా కూడా అందించకుండా ఇబ్బందులకు గురి చేశాయి అన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ముఖ్యంగా రైతులు రాజు చేసి చూపించాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రైతులను నడిరోడ్డున నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. ఒకవైపు రాష్ట్రంలో పాఠశాల చిన్నారులు అస్వస్థలకు గురి అయితే విద్యాశాఖ తన దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి మాత్రం వందల కోట్లు పెట్టి ఆటలు ఆడుకుంటున్నాడని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్కు ఓటు ఎందుకు వేశామని ఇప్పుడు బాధపడుతున్నారని పూర్తి చేశారు. కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ముందుగానే చెప్పాడని మోసపోతే గోషపడతామని చెప్పింది ఈరోజు అక్షర సత్యమైందని అన్నారు. మొదటి విడతలు కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటుతో చాలా బాగా బుద్ధి చెప్పారని, రెండో విడతలో కూడా అలాగే బుద్ధి చెబుతారని, రానున్న మూడో విడుదల కూడా ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెసు లో చేరిక




**జమ్మికుంట/హుజూరాబాద్, డిసెంబర్ 14( మన వార్త (ప్రతినిధి):**గ్రామ అభివృద్ధి లక్ష్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి – మహేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి వారినిఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు. ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిదురాల జ్యోతి – మహేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ జెండా కింద పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ధర్మరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతూ నియోజకవర్గంలోనే నెంబర్ వన్ గా ధర్మరాజుపల్లి ని నిలబెడతాననితెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే ఘన విజయం...



**–అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా వొల్లాల రజిత...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 14 (మన వార్త (ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం జరిగిన రెండోవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వొల్లాల రజిత 836 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ,"ఈ విజయం నా వ్యక్తిగత విజయం కాదు. నాపై,నా భర్త వెంకటేశంపై,మన గ్రామ ప్రజలు నమ్మకంతో మమ్మల్ని ఆశీర్వదించిన అనంతారం గ్రామ ప్రజలందరి విజయం ఇది. ఎన్నో సవాళ్లు,ఎన్నో రోజుల కష్టాల తర్వాత ఈ ఆశీర్వాదంతో విజయాన్ని సాధించాం," అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా,ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడానికి మేము కృషి చేస్తామని,మాటలకంటే పనితోనే సమాధానం ఇస్తామని రజిత స్పష్టం చేశారు. వీరి భర్త వెంకటేశం కూడా మాట్లాడుతూ,"ప్రజల ఆశీర్వాదంతో ఈ గెలుపు సాధ్యమైంది. మా గ్రామానికి,ప్రజలకు మంచి పేరు తెచ్చేలా,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం," అన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ...

**ఖమ్మం, డిసెంబర్ 14(మనవార్త)**రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులైన జర్నలిస్టులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షమే అని, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగానిఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఉన్న సంఘం బాధ్యులు,నిసభ్యులు సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరు ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చడం ద్వారా సంఘం ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘం బాధ్యులెవరైనా సరే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, తప్పులు చేసి సంఘం పరువుతీస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మనమీద బాధ్యతలు చాలా ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పరిస్థితి రాను రాను దయనీయంగా మారుతుందని, జిల్లా,మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకైతే కుటుంబ పోషణ భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే జాప్యం చేస్తే..త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకో లేక ఏ ఒక్క మీడియా సంస్థకో అనుబంధం కాదని, జర్నలిస్టులందరికి సంబంధించిన సంఘం అని ఆయన పునరుద్ఘాటించారు. సంఘం సభ్యులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంతో సమిష్టిగా ముందుకు సాగుతూ సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వృత్తి నైపుణ్యంతో పని చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంఘాలు అనేకం ఉన్నప్పటికీ పెద్ద సంఘాలుగా చెలామని అవుతున్న కొన్ని సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆ సంఘాల బలహీనతలు, స్వార్థ రాజకీయ ప్రయోజనాల వల్లే ప్రభుత్వాలు జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం కూడా ఇదే అని ఆయన స్పష్టం చేశారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో–కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో నిఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, జిల్లా కమిటీ లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ని(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలో సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా టి. సంతోష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, బండి కుమార్, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా వేల్పుల నాగేశ్వర రావు, కొదుమూరి భద్రయ్య, కుభం రవి కుమార్, కోశాధికారి గా అర్వపల్లి నగేష్ లునిఎన్నికయ్యారు. వీరితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. అదేవిధంగా తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ని(టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడుగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.




## దూశెట్టి రాజిరెడ్డి నీ ఘనంగా సన్మానించిన వార్డు సభ్యులు





**బెజ్జంకి, డిసెంబర్ 14,(మన వార్త (ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామపంచాయితీ 2 వ వార్డు అభ్యర్థి దూశెట్టి రాజిరెడ్డి గ్రామ వార్డు ప్రజలు అందరూ కలిసి వారి యొుక్క విలువైన ఓటునీ గౌను గుర్తుకు వేసి గెలిపించారు. వార్డు సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా వార్డు ప్రజలు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దూశెట్టి రాజిరెడ్డి మాట్లాడుతూ 24 గంటలు మన వార్డు కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటానని మీ సమస్య ఏదైనా నాకు చెప్తే సత్వరమే న్యాయం చేసేందుకు కృషి చేస్తానని, మన వార్డుకి మంచి సుపరిపాలన అందిస్తానని మన వార్డు నీ అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని,అభివృద్ధి చేస్తానని మనస్పూర్తిగా వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసంతో 35 గ్రామాల

# సర్పంచులు ఘనవిజయం




**–ఇల్లంతకుంట మండలంలో రెండో విడత ఎన్నికల్లో విజేతల వివరాలు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 14 (మన వార్త (ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో 35 గ్రామాల్లో సర్పంచ్‌లు ఘన విజయం సాధించారు. మనవార్త తరఫున, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో గెలిచిన సర్పంచ్‌ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:నిని1. అనంతగిరి నవీన్ కుమార్, 2. అనంతారం వొల్లాల రజిత, 3. ఆరేపల్లి మరిజ మోహన్ రావు, 4. బోటిమీదిపల్లి గౌరవేని శివాణి, 5. చిక్కుడోనిపల్లి చింతమడక కళ్యాణ్, 6. దాచారం కుడుముల రేణుక, 7. ఇల్లంతకుంట మామిడి రాజు, 8. గాలిపల్లె బద్దం శేఖర్ రెడ్డి, 9. గొల్లపల్లె లక్ష్మి, 10. గుడేపల్లి స్వప్న, 11. జంగంరెడ్డిపల్లి పండుగ సునీత, 12. జవహర్‌పేట కాంపల్లి నాగరాజు, 13. కందికట్కూర్ చింతపల్లి విజయమ్మ, 14. కేసన్నపల్లి పోతరాజు చంటి, 15. కిష్టారావుపల్లి జక్కుల మల్లవ్వ, 16. ముస్కానిపేట కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, 17. నర్సక్కపేట బెంద్రం శంకరవ్వ, 18. ఓబులాపురం వికృతి స్నేహ రెడ్డి, 19. పత్తికుంటపల్లి జుట్టు శేఖర్, 20. పెద్దలింగాపూర్ గన్నెరపు వసంత, 21. పొత్తూరు అశ్విని, 22. రహీంఖాన్ పేట లావణ్య, 23. రామోజీపేట చొప్పరి భూమయ్య, 24. రంగంపేట భాస్కర్ రెడ్డి, 25. రేపాక కాతా మల్లేశం, 26. సిరికొండ గొడుగు విఠల్, 27. సోమారంపేట భారత్వ్వ, 28. తాళ్లలపల్లి మీసాల కనకరాజు, 29. తాళ్లపల్లి సింగిరెడ్డి రచన, 30. తెనుగువారిపల్లి చంద్రారెడ్డి, 31. తిప్పాపూర్ బొల్లవేణి మంజుల, 32. వల్లంపట్ల నేరెళ్ల విజయ్ గౌడ్, 33. వంతడ్పుల మడ్కాడి లావణ్య, 34. వెల్జిపురం నాయిని నవీన్, 35. వెంకట్రావుపల్లి చల్ల నవీన్ రెడ్డినినిప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం ద్వారా, ప్రతి వార్డులో అభివృద్ధి కోసం కృషి కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## ఎమ్మెల్యే స్వగ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 14 ( మన వార్త (ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం లోని ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ స్వగ్రామమైన కొరివి పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పుల్లారావు గెలుపొందారు, పుల్లారావు గెలుపొందడంతో గ్రామంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనశీపల్లి రోహిత్ సహకారంతో కొరివిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని జిల్లాలోని కొరివిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు,

## స్టాక్ మార్కెట్లలో భారీ నష్టాలు టాప్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ



**ముంబయి**గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవ్వడంతో ఇన్వెస్టర్ల సంపదకు భారీ గండిపడింది. మార్కెట్‌లో ప్రతికూల సెంటిమెంట్ నెలకొనడం, సెన్సెక్స్ బలహీనంగా కదలడం కారణంగా దేశంలోని టాప్□10 విలువైన కంపెనీల్లో ఎనిమిది సంస్థలు భారీ నష్టాలను చవిచూశాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఈ కంపెనీలు కలిపి దాదాపు రూ. 79,129 కోట్ల మార్కెట్ విలువను కోల్పోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.నిఈ నష్టాల్లో బజాజ్ ఫైనాన్స్ ముందంజలో నిలిచింది. ఆ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు రూ. 19,290 కోట్ల మేర తగ్గింది. ఆ తర్వాత స్థానంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఉంది. ఈ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 18,516 కోట్ల వరకు క్షీణించింది. వీటితో పాటు భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌ఐసీ వంటి దిగ్గజ సంస్థలూ నష్టాల బాట పట్టాయి.నిగ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల అమ్మకాలు, వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి అంశాలు మార్కెట్‌పై ఒత్తిడిని పెంచినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. వారం రోజుల్లోనే సెన్సెక్స్ 444 పాయింట్లకుపైగా పడిపోవడం దీనికి నిదర్శనంగా మారింది.నిఅయితే ఈ ప్రతికూల పరిస్థితుల్లోనూ రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ లాంటి కంపెనీలు లాభాలను నమోదు చేయడం గమనార్హం. మార్కెట్ బలహీనంగా ఉన్నప్పటికీ రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీల జాబితాలో తమ స్థానాలను నిలబెట్టుకోవడం ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిస్తోంది.నిమొత్తానికి, మార్కెట్లలో కొనసాగుతున్న ఈ అనిశ్చిత వాతావరణం ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తోంది. నిపుణులు మాత్రం తాత్కాలిక ఒడిదుడుకులకు భయపడకుండా దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## వందే భారత్ ప్రయాణికులకు శుభవార్త



**ఢిల్లీ** వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వారికి భారతీయ రైల్వేలు సంతోషకరమైన మార్పును తీసుకొస్తున్నాయి. ప్రయాణికుల అనుభవాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే లక్ష్యంతో ఇకపై వందే భారత్ రైళ్లలో ప్రయాణించే ప్రాంతానికి అనుగుణంగా స్థానిక వంటకాలను అందించాలని నిర్ణయించారు. రైల్వే భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు రైల్వే శాఖకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిప్రస్తుతం వందే భారత్ రైళ్లు వేగం, సౌకర్యాలతో పాటు ఆధునిక సదుపాయాలకు గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పుడు ఆ ప్రయాణానికి స్థానిక రుచుల అనుభూతిని కూడా జోడించాలని రైల్వే శాఖ భావిస్తోంది. ప్రతి రాష్ట్రం, ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన ఆహార సంస్కృతి ఉంటుందన్న దృష్టితో, ఆయా మార్గాల్లో ప్రయాణించే వందే భారత్ రైళ్లలో అక్కడి సంప్రదాయ వంటకాలను అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు. దీనివల్ల ప్రయాణికులకు కొత్త రుచులను ఆస్వాదించే అవకాశం లభించడంతో పాటు, ఆ ప్రాంతపు సంస్కృతి ప్రతిబింబించే అనుభవం కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.నిఈ విధానం వందే భారత్ రైళ్లకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో దశలవారీగా ఇతర రైళ్లకు కూడా విస్తరించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రయాణంలో ఆహార నాణ్యత, రుచిపై ప్రయాణికుల నుంచి వస్తున్న సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. స్థానిక వంటకాలను అందించడం ద్వారా ప్రయాణం మరింత గుర్తుండిపోయే అనుభూతిగా మారుతుందని రైల్వే శాఖ అభిప్రాయపడుతోంది.నిఇదిలా ఉండగా, రైలు టిక్కెట్ల బుకింగ్‌లో నకిలీ గుర్తింపు కార్డుల వినియోగాన్ని అరికట్టడంలో భారతీయ రైల్వేలు గణనీయమైన విజయం సాధించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. ప్రయాణికుల గుర్తింపును నిర్ధారించే కఠినమైన వ్యవస్థను అమలు చేసిన తర్వాత పరిస్థితి మెరుగుపడిందన్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ వేల సంఖ్యలో కొత్త వినియోగదారుల ఖాతాలను మాత్రమే అనుమతిస్తున్నామని తెలిపారు.నిఇప్పటివరకు కోట్ల సంఖ్యలో నకిలీ ఖాతాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేసినట్లు రైల్వే శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద కార్యకలాపాల్లో పాల్గొన్న ఖాతాలను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా సస్పెండ్ చేయడం ద్వారా టికెట్ బుకింగ్ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చినట్లు వెల్లడించింది. ఈ చర్యల వల్ల నిజమైన ప్రయాణికులకు టికెట్ బుకింగ్ సులభమవుతుందని, దళారుల అడ్డంకులు తగ్గుతాయని రైల్వే అధికారులు భావిస్తున్నారు.నిమొత్తంగా చూస్తే, వందే భారత్ రైళ్లలో స్థానిక వంటకాలు, టికెట్ బుకింగ్‌లో కఠిన నియంత్రణలు వంటి చర్యలతో ప్రయాణికులకు మెరుగైన, భద్రమైన అనుభవాన్ని అందించేందుకు భారతీయ రైల్వేలు ముందడుగు వేస్తున్నాయని చెప్పవచ్చు.

## వన్‌ప్లస్ 13ఆర్‌పై భారీ ధర తగ్గింపు..



**హైదరాబాద్** భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో వినియోగదారులకు ఊరటనిచ్చే వార్త ఇది. త్వరలో వన్‌ప్లస్ 15ఆర్ విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వన్‌ప్లస్ 13ఆర్ ఫోన్‌పై కంపెనీ భారీ ధర తగ్గింపును ప్రకటించింది. లాంచ్ సమయంలో ఉన్న ధరతో పోలిస్తే ఇప్పుడు ఈ ఫోన్‌ను వేల రూపాయలు తక్కువకు కొనుగోలు చేసే అవకాశం అందుబాటులోకి వచ్చింది.నివన్‌ప్లస్ 13ఆర్ ఫోన్‌ను ఈ ఏడాది ఆరంభంలో వన్‌ప్లస్ 13తో కలిసి విడుదల చేశారు. అప్పట్లో పన్నెండు జీబీ ర్యామ్, రెండువందల యాభై ఆరు జీబీ నిల్వ కలిగిన మోడల్ ధర నలభై రెండు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలుగా నిర్ణయించారు. అలాగే పదహారు జీబీ ర్యామ్, ఐదు వందల పన్నెండు జీబీ నిల్వ ఉన్న టాప్ వేరియంట్ ధర నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలుగా ఉంది. ఇప్పుడు అదే పన్నెండు జీబీ ర్యామ్ వేరియంట్‌ను ప్రముఖ ఆన్‌లైన్ విక్రయ వేదికలో ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలకే అందిస్తున్నారు.నిఇందుకు తోడు బ్యాంక్ ఆఫర్ల ద్వారా మరో రెండు వేల రూపాయల వరకు తగ్గింపు లభిస్తోంది. దీంతో తుది ధర ముప్పై ఏడు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలకు చేరుతోంది. అంటే లాంచ్ ధరతో పోలిస్తే సుమారు ఐదు వేల రూపాయలు తక్కువకు ఈ ఫోన్ కొనుగోలు చేసే అవకాశం వచ్చింది. పాత ఫోన్ మార్పిడి చేస్తే అదనంగా గరిష్టంగా ముప్పై ఏడు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా లభించవచ్చని విక్రయ వర్గాలు చెబుతున్నాయి.నిఫీచర్ల విషయానికి వస్తే, వన్‌ప్లస్ 13ఆర్ డ్యూయల్ నానో సిమ్ మద్దతుతో వస్తుంది. ఆండ్రాయిడ్ పదిహేను ఆధారిత ఆక్సిజన్ ఓఎస్ పదిహేను పాయింట్ సున్నాతో ఈ ఫోన్ పనిచేస్తుంది. దాదాపు తొంభై నాలుగు శాతం స్క్రీన్ టు బాడీ నిష్పత్తితో ఆరు పాయింట్ ఏడు ఎనిమిది అంగుళాల పూర్తి హెచ్‌డీ ప్లస్ ఎల్పీటీవో డిస్‌ప్లే ఇందులో ఉంది. ఒక వంద ఇరవై హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, నాలుగు వేల ఐదు వందల నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఈ స్క్రీన్ ప్రత్యేకతలు. గొరిల్లా గ్లాస్ రక్షణతో డిస్‌ప్లే మరింత బలంగా రూపొందించారు.నిఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ ఎనిమిది జెన్ మూడు ప్రాసెసర్‌ను ఉపయోగించారు. ఇది వేగవంతమైన పనితీరుతో పాటు మల్టీ టాస్కింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. పదహారు జీబీ వరకు ర్యామ్, ఐదు వందల పన్నెండు జీబీ వరకు నిల్వ సదుపాయం ఇందులో ఉంది. ఫోటోగ్రఫీ కోసం వెనుక భాగంలో మూడు కెమెరాల అమరికను ఇచ్చారు. ప్రధానంగా యాభై మెగాపిక్సెల్ సెన్సార్‌తో పాటు టెలిఫోటో, అల్ట్రా వైడ్ కెమెరాలు ఉన్నాయి. ముందు భాగంలో పదహారు మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా అందుబాటులో ఉంది.నిఆడియో పరంగా డ్యూయల్ స్టీరియో స్పీకర్లు, మూడు మైక్రోఫోన్లు ఈ ఫోన్‌లో ఉన్నాయి. భద్రత కోసం ఇన్ డిస్‌ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను అందించారు. దుమ్ము, నీటి నిరోధకత కోసం ప్రత్యేక రేటింగ్‌తో బిల్డ్ చేశారు. ఆరు వేల ఎంఏహెచ్ బ్యాటరీతో పాటు ఎనభై వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్ మద్దతు ఉండడం మరో ప్రధాన ఆకర్షణ.నికొత్త మోడల్ విడుదలకు ముందే పాత మోడల్‌పై ఇంత పెద్ద తగ్గింపు రావడంతో, ప్రీమియం ఫీచర్లు తక్కువ ధరలో కావాలనుకునే వినియోగదారులకు ఇది మంచి అవకాశం అని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఆర్బీఐ కొత్త బ్యాంకింగ్ నిబంధనలు..




**ఢిల్లీ** దేశవ్యాప్తంగా బ్యాంకుల మధ్య సేవా రుసుముల విషయంలో ఉన్న తేడాలకు త్వరలో ముగింపు పలకనున్నట్లు తెలుస్తోంది. ఖాతాదారులపై పడుతున్న అదనపు ఆర్థిక భారం తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాల దిశగా ముందడుగు వేస్తోంది. ప్రస్తుతం కొన్ని బ్యాంకుల్లో కనీస బ్యాలెన్స్ పది వేల రూపాయలుగా ఉండగా, మరికొన్నింటిలో పదిహేను వేల వరకు ఉండటం, అలాగే ఏటీఎం వినియోగ రుసుములు, వార్షిక ఛార్జీలు ఒక్కో బ్యాంకులో ఒక్కో విధంగా ఉండటం వల్ల వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గందరగోళానికి పరిష్కారంగా అన్ని బ్యాంకులకు ఒకే విధమైన సేవా ఛార్జీ విధానం తీసుకురావాలని ఆర్బీఐ భావిస్తోంది.నిఈ మేరకు దేశంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో చర్చలు జరుపుతున్న ఆర్బీఐ, ఖాతా ఏ బ్యాంకులో ఉన్నా సేవా రుసుములు ఒకేలా ఉండే ప్రామాణిక రూపకల్పనపై దృష్టి సారించింది. దీని అమలుతో భవిష్యత్తులో వినియోగదారులు వేర్వేరు బ్యాంకులకు వేర్వేరు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని అంచనా. బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెరగడంతో పాటు, ఖాతాదారులకు స్పష్టత కూడా కలగనుంది.నిఇక రుణాల విషయంలో కూడా కొత్త మార్గదర్శకాలు రూపొందుతున్నాయి. రుణం కోసం దరఖాస్తు చేసినప్పటి నుంచి మంజూరు లేదా తిరస్కరణ వరకు వసూలు చేసే అన్ని ప్రాసెసింగ్ ఛార్జీలను ముందుగానే కస్టమర్లకు స్పష్టంగా తెలియజేయాలని ఆర్బీఐ ప్రతిపాదిస్తోంది. దీంతో రుణం తీసుకునే ముందు ఖర్చులపై పూర్తి అవగాహన కలిగి నిర్ణయం తీసుకునే అవకాశం వినియోగదారులకు లభించనుంది.నికనీస బ్యాలెన్స్ నిర్వహించలేకపోయినప్పుడు విధిస్తున్న జరిమానాలపై కూడా పునఃసమీక్ష చేపట్టే అవకాశముంది. ఇప్పటికే పలువురు ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ జరిమానాలను ఉపసంహరించుకున్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరంలో మాత్రం కనీస బ్యాలెన్స్ నిబంధనల ఉల్లంఘనల పేరుతో ప్రభుత్వ రంగ బ్యాంకులు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసినట్లు రాజ్యసభకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఈ జరిమానాల విధానాన్ని మరింత సడలించే దిశగా ఆర్బీఐ ఆలోచిస్తోంది.నిఇటీవల ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, కస్టమర్ సేవల మెరుగుదలే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బ్యాంకులు తమ అన్ని శాఖల్లో అందిస్తున్న సేవల పూర్తి వివరాలను ఖాతాదారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలను బ్యాంకులు పరిశీలిస్తున్నాయని, త్వరలో తమ అభిప్రాయాలను ఆర్బీఐకి తెలియజేయనున్నట్లు సమాచారం. ఈ నిర్ణయాలు అమలులోకి వస్తే, దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు మరింత వినియోగదారులకు అనుకూలంగా మారనున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రసకందాయంలో నెల్లూరు రాజకీయాలు..

**అమరావతి, డిసెంబర్ 14 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**నెల్లూరు రాజకీయాలు వేగంగా మలుపులు తిరుగుతున్నాయి. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 54 మంది కార్పొరేటర్లు ఉండగా, తొలుత వారంతా వైసీపీకి చెందిన వారే కావడం గమనార్హం. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అనంతరం నెల్లూరు నగర పాలక పరిధిలోని 54 మందిలో 42 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. దీంతో కార్పొరేషన్‌లో వైసీపీకి సంఖ్యాబలం కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మేయర్ పదవిపై అవిశ్వాస తీర్మానం తప్పదనే సంకేతాలు బలంగా వినిపించాయి. అవిశ్వాస తీర్మానానికి ముందే వైసీపీకి చెందిన ప్రస్తుత మేయర్ పొట్లూరు స్రవంతి తన పదవికి రాజీనామా చేశారు. ఈనెల 18న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉండటంతో, రాజకీయ పరిణామాలను ముందుగానే అంచనా వేసి ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. శనివారం మేయర్ పదవికి రాజీనామా చేసిన స్రవంతి, ఆదివారం ఉదయం స్వయంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి రాజీనామా పత్రం అందజేస్తానని ప్రకటించారు. అయితే కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, ఆమె తన రాజీనామా పత్రాన్ని వాట్సాప్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు తెలిసింది. మేయర్ స్రవంతి రాజీనామా ఆమోదంపై ప్రస్తుతం నెల్లూరు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మేయర్ పదవి ఖాళీ కావడంతో తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయన్నది, కూటమి వర్గాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. నెల్లూరు నగర రాజకీయాల్లో ఇది కీలక మలుపుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





## ఆత్మకూరు ప్రజలు పవన్‌కు రుణపడి ఉంటారు: మంత్రి ఆనం



**నెల్లూరు, డిసెంబర్ 14 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**నిఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆదివారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 10 పంచాయతీ భవనాల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిధులు విడుదల చేశారని మంత్రి ఆనం వెల్లడించారు. అలాగే ఆత్మకూరు ప్రాంతీయ ఆసుపత్రిని 250 పడకలకు విస్తరించే పనులు కొనసాగుతున్నాయని, భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.నిదేవాదాయ శాఖ పరిధిలో కర్నూలులో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఆనం తెలిపారు. సోమశిల ప్రాంత అభివృద్ధికి రూ.120 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న సుస్థిర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంపై మంత్రి ఆనం తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాలతో అప్పులపాలు చేసిందని ఆరోపించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన ఘటనను సైతం పట్టించుకోలేని పరిస్థితి అప్పట్లో ఉందన్నారు. ఉద్యోగులకు రూ.32 వేల కోట్ల బకాయిలు మిగిల్చిన గత ప్రభుత్వంతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ.12 వేల కోట్ల బకాయిలు చెల్లించిందని తెలిపారు. జగన్ ప్రభావంలో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని ఆనం వ్యాఖ్యానించారు.

## షుగర్ ఉన్నవారు బెల్లం తింటే..!



ప్రస్తుత రోజుల్లో చాలామంది డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. చిన్న పెద్ద అని వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే మధుమేహం రావడానికి ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లు జీవనశైలిని అని చెప్పవచ్చు. 11 ఏళ్ల వయసు నుంచి 90 ఏళ్ళు వృద్ధుల వయసు వారి వరకు చాలామంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు. ఈ డయాబెటిస్ సమస్య పెరిగిపోవడంతో ప్రతిరోజుల్లో చాలామంది చక్కెరకు బదులుగా ఎక్కువగా బెల్లాన్ని వినియోగిస్తున్నారు. మరి మధుమేహం ఉన్నవారు బెల్లాన్ని తినవచ్చా తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మధుమేహ వ్యాధిగ్రస్తులు బెల్లం తినవచ్చని, అయితే స్వచ్ఛమైన రూపంలో దొరికితేనే తినాలట. ప్రస్తుత రోజుల్లో స్వచ్ఛమైన బెల్లం దొరకడం అసాధ్యమని చెప్పవచ్చు. పంచదార కన్నా బెల్లమే ప్రమాదకరంగా మారిందని, బెల్లంతో చేసినవి తినడం మానేయాలని, అవసరమైతే స్వచ్ఛమైన బెల్లంతో ఇంట్లో చేసుకొని తినాలని చెబుతున్నారు వైద్యులు. మధుమేహం అనేది జీవనశైలి వ్యాధి అని, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా షుగరు సంక్రమిస్తోందట. విటమిన్లు, మినరల్స్, ఖనిజాల సమతుల్యత ఉన్న ఆహారాన్ని ఎవరూ తీసుకోవడం లేదని, ఇది కూడా షుగరు రావడానికి ఒక ప్రధాన కారణమవుతోందని అంటున్నారు వైద్యులు. ఆధునిక కాలంలో ప్రజల జీవనశైలి మారిపోతోంది. ఇష్టమొచ్చిన సమయానికి నిద్రపోయి ఇష్టమొచ్చిన సమయానికి లేస్తున్నారు. దీనివల్ల వ్యాయామం కూడా చేయడం లేదు. మధుమేహ వ్యాధి రావడానికి ఇది కూడా ఒక కారణమవుతోంది. విస్తృతమైన కాలుష్యం కూడా మధుమేహానికి కారణమవుతోందని, స్వచ్ఛమైన గాలి లేకపోవడం కూడా ఒక కారణమంటున్నారు. శారీరకంగా చురుకుగా ఉండకపోవడం కూడా ప్రజలకు సమస్యగా మారుతోంది. దీనివల్ల కూడా మధుమేహం వస్తోంది. కాబట్టి జీవనశైలి ఆహారము అలవాట్లు మార్చుకోవాలి. అలాగే శారీరక శ్రమ తప్పనిసరి.

## మంచినీరు రోజుకు ఎన్ని తాగాలో తెలుసా?



ప్రతిరోజు తగినన్ని నీరు తీసుకోవాలని వైద్యులు చెబుతూ ఉంటారు. మీరు ఎంత బాగా తాగితే ఆరోగ్యం అంత బాగా ఉంటుందని, అలాగే అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు అని చెబుతూ ఉంటారు.ప్రతిరోజు మనిషి ఖచ్చితంగా తప్పకుండా రెండు లీటర్ ల నీరు కంటే ఎక్కువ నీదే తాగాలని చెబుతూ ఉంటారు. లేదంటే గ్లాసులతో పోలిస్తే కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి. కానీ మనం ప్రస్తుతం పనుల్లో పడి కనీసం మీరు తాగడానికి కూడా మనకు సమయం లేకుండా పోయింది.అలాంటప్పుడు మనం తినే ఆహారం ద్వారా అయినా శరీరానికి కావల్సిన నీరును అందించాలి. రెండు లీటర్ల నీరు కచ్చితంగా తాగాలంటూ దాహం వేయకపోయినా కొందరు తాగుతుంటారు. వారు చేసే పని, ఉండే ప్రదేశం, ఆహారపు అలవాట్లు ఇలా అనేకరకాల అంశాలపై నీరు తాగడమనేది ఆధారపడి ఉంటుంది. వ్యాయామానికి ముందు, వ్యాయామం అయిన తర్వాత లేదంటే బాగా దప్పిక వేసినప్పుడు మాత్రమే నీరు శరీరానికి బాగా ఉపయోగడపతాయి. నీరు ఎంత తీసుకున్నా మంచిదే అన్న భ్రమలో ఎవరూ ఉండొద్దని, ఎక్కువ నీరు తీసుకోవద్దని, అలా తీసుకుంటే ఎన్నో అనర్థాలు కూడా ఉంటాయట. ప్రస్తుతం ఎండాకాలం కాబట్టి ఈ వేసవికాలంలో శరీరానికి తగినన్ని నీరు తీసుకోకపోతే శరీరం డిహైడ్రేషన్ కి గురవుతుంది. కాబట్టి వేసవిలో శరీరానికి తగినన్ని నీరు తాగాల్సిందే. కాబట్టి ఒక్క వేసవిలో అని మాత్రమే కాకుండా ఇతర కాలాలలో కూడా శరీరానికి సరిపడా నీరు తాగాలి. అలా అని ఎక్కువ నీరు తీసుకున్న కూడా అనేక రకాల సమస్యలు వస్తాయి.

## దివ్య ఔషధం సబ్జా గింజలు..!!



చాలామంది ప్రజలు ఎండాకాలం వచ్చిందంటే చాలా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలి.. లేకపోతే ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.. సాధారణంగా సబ్జా గింజలు చూడడానికి నల్లగా ఉన్నప్పటికీ ఇందులో ఫైబర్ అనేది చాలా ఎక్కువగా ఉంటుంది.అలాగే విటమిన్..స,ూా తోపాటు ఐరన్ ప్రోటీన్ ఫ్యాట్ అనేది కూడా చాలా ఎక్కువగా లభిస్తుంది.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ సబ్జా గింజలు కూడా చాలా ఉపయోగపడతాయి. ఎందుకంటే ఇందులో ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల కొద్దిగా తిన్న కడుపు నిండినట్టుగా అనిపిస్తుందట. అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ ను కూడా కంట్రోల్ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో గ్యాస్ సమస్యతో అసిడిటి సమస్యతో ఎవరైనా ఇబ్బంది పడుతూ ఉంటే ఈ సబ్జా గింజలు ఉపయోగించడం చాలా మంచిది.. అలాగే ఏదెవనా అనారోగ్య సమస్యలు ఉంటే వారు కూడా వీటిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల స్కిన్ ప్రాబ్లమ్స్ కూడా తగ్గిపోతాయి చర్మం కాంతివంతంగా కూడా మెరుస్తుంది. అలాగే శరీరంలో జీవక్రియను కూడా వేగవంతం చేసి శరీరంలో ఉండే కొవ్వును కూడా తగ్గించేలా చేస్తుంది. సబ్జా గింజలని ఎప్పుడెవనా సరే నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి ఇవి డ్రైగా ఉన్నప్పుడు అసలు తీసుకోకూడదు.. అలా తీసుకుంటే రాక్షసి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అంతేకాకుండా గొంతులో ఇరుక్కుపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.. ఈ సబ్జా గింజలను కొద్దిగా గోరువెచ్చని నీటిలో నానబెట్టిన తర్వాత ఒక 15 నిమిషాలకు అందులో కాసిన్ని చల్లటి నీటిని కలుపుకొని తాగాలి. ఎండాకాలం వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. ఉదయం పరగడుపున తాగితే సరైన ఫలితాలను అందుకోవచ్చు.. లేకపోతే ఏదెవనా జ్యూసులలో వేసుకొని తాగినా కూడా మంచి ఉపయోగాలు ఉన్నాయి. అందుకే ఎండాకాలం ఈ సబ్జా గింజలను తీసుకోవడం మంచిది.

## సస్పెన్స్‌కు తెర నాగార్జున స్వరంతో 'ఇట్లు అర్జున' గ్లింప్స్ విడుదల



**హైదరాబాద్** కొన్ని రోజులుగా కొత్త సినిమా గురించి సాగిన ఉత్కంఠకు తెరపడింది. కొత్త నటుడిని పరిచయం చేస్తూ విడుదల చేసిన ముందస్తు సంకేతాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా చిత్రబృందం ఆ సస్పెన్స్‌ను వీడ్చింది. ఈ చిత్రానికి 'ఇట్లు అర్జున' అనే శీర్షికను ఖరారు చేస్తూ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌కు నటుడు నాగార్జున ఇచ్చిన స్వరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేమ భావాన్ని గాఢంగా ప్రతిబింబించే మాటలతో సాగిన ఆ స్వర వివరణ సినిమాకు ప్రధాన ఆత్మ ఏంటో స్పష్టంగా తెలియజేసింది.నిమహేశ్ ఉప్పల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనీష్ కథానాయకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రేమ అనేది మాటల్లో పూర్తిగా చెప్పలేనిది, కానీ మనసుల్ని దూరం దాటించి పరుగెత్తించేదని గ్లింప్స్‌లో వినిపించిన భావోద్వేగాలు ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకున్నాయి. ఆధునిక ప్రేమకథా నేపథ్యంతో ఈ సినిమా సాగనుందని, భావోద్వేగాలు ప్రధానంగా నిలిచే కథనాన్ని దర్శకుడు తెరపై ఆవిష్కరించబోతున్నాడనే సంకేతాలు ఈ గ్లింప్స్‌లో కనిపించాయి.నిఈ సినిమాతో దర్శకుడు వెంకీ కుడుముల నిర్మాతగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడం విశేషంగా మారింది. ఆయన స్థాపించిన కొత్త నిర్మాణ సంస్థ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. మలయాళ చిత్రసీమకు చెందిన అనస్వర రాజన్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుండగా, సంగీతాన్ని తమన్ అందిస్తున్నారు. ఛాయాగ్రహణ బాధ్యతలను రాజ మహదేవన్ నిర్వహిస్తున్నారు. కొత్త నటీనటులతో పాటు పేరున్న కళాకారులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.నిమొత్తంగా 'ఇట్లు అర్జున' గ్లింప్స్‌తోనే ప్రేమ, భావోద్వేగం, నూతనత కలిసిన కథను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. పూర్తి చిత్రంపై మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.

## శంబాల ప్రపంచానికి ఆహ్వానం





**హైదరాబాద్** టాలీవుడ్ యువ నటుడు ఆదిసాయికుమార్ నటిస్తున్న భిన్నమైన కాన్సెప్ట్ చిత్రం 'శంబాల' నుంచి 'నా పేరు శంబాల' అనే పరిచయ గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. సినిమా కథా ప్రపంచం ఎలా ఉండబోతుందో సూచిస్తూ రూపొందించిన ఈ పాట ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. శంబాల అనే మిస్టికల్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ తెరకెక్కించిన విజువల్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తొలి చూపులోనే స్పష్టమవుతోంది.నిఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో, శంబాల అనే అనుమానాస్పద ప్రపంచాన్ని విభిన్నంగా ఆవిష్కరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మేకింగ్ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈసారి ఆదిసాయికుమార్ కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రంగా ఇది నిలుస్తుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది.ని'నా పేరు శంబాల' పాటకు కిట్టు విస్సా ప్రగడ సాహిత్యం అందించగా, శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చారు. గీతా మాధురి గానం ఈ పాటకు మరింత ప్రాణం పోసింది. సినిమా నేపథ్యాన్ని, కథా వాతావరణాన్ని ఒకే పాటలో పరిచయం చేయడం విశేషంగా నిలిచింది.నిఇంతకుముందు విడుదలైన పోస్టర్‌లో మంటల మధ్య నుంచి సైకిల్‌పై వస్తున్న ఆదిసాయికుమార్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. పొలంలో కనిపించే వింత ఆకార దిష్టిబొమ్మ, ఆకాశం నుంచి భూమివైపు దూసుకొస్తున్న నిప్పు కణం వంటి విజువల్స్‌తో శంబాల ప్రపంచం ఎంత రహస్యంగా ఉండబోతుందో సూచించారు. మొత్తం మీద, అనూహ్యమైన కథనం, మిస్టికల్ వాతావరణంతో 'శంబాల' చిత్రం ప్రేక్షకులను కొత్త అనుభూతికి తీసుకెళ్లబోతోందనే అంచనాలు బలపడుతున్నాయి.

## 48 బంతుల్లోనే యశస్వీ శతకం వరల్డ్‌కప్ ఆశలు జోరుగా..!





**ముంబై** టెస్టుల్లో పరుగుల వీరుడిగా గుర్తింపు తెచ్చుకున్న భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరోసారి తన అసాధారణ ప్రతిభను చాటుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ ముంబై యువకుడు, టీ20ల్లోనూ తాను ప్రత్యేకమేనని నిరూపించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో యశస్వీ కేవలం 48 బంతుల్లోనే శతకం బాదుతూ క్రికెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేశాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అతడి బ్యాటింగ్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.నిహర్యానా నిర్దేశించిన 235 పరుగుల లక్ష్యాన్ని ముంబై అతి సులభంగా చేధించింది. ఈ విజయంలో యశస్వీ జైస్వాల్ కీలక పాత్ర పోషించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అతడు బౌలర్లపై ఎలాంటి ఒత్తిడి లేకుండా షాట్ల వర్షం కురిపించాడు. బంతి దొరికిన ప్రతిసారి బౌండరీకి తరలిస్తూ ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఇన్నింగ్స్ మొత్తం మీద పదహారు ఫోర్లు, ఒక భారీ సిక్సర్‌తో శతకం పూర్తి చేసిన యశస్వీ, ముంబై విజయానికి బలమైన పునాది వేశాడు.నియశస్వీకి మరో యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చక్కని సహకారం అందించాడు. అతడు అర్ధశతకంతో రాణించడంతో లక్ష్య ఛేదన మరింత సులువైంది. ఫలితంగా ముంబై జట్టు కేవలం పదిహేడు ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకొని ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముంబై బ్యాటింగ్ లైనప్ చూపిన ఆధిపత్యం టోర్నీలో ఇతర జట్లకు హెచ్చరికగా మారింది.నిఇటీవలే దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో అజేయ శతకం సాధించిన యశస్వీ, పరిమిత ఓవర్ల ఫార్మాట్లోనూ తన సత్తా ఏంటో చాటాడు. మొదటి రెండు వన్డేల్లో విఫలమైనప్పటికీ, కీలక మ్యాచ్‌లో మెరుపులు మెరిపించి జట్టుకు సిరీస్ గెలుపు అందించాడు. ఇప్పుడు దేశవాళీ టీ20 టోర్నీలోనూ ఇలాంటి ప్రదర్శన చేయడంతో అతడి పేరు మరోసారి చర్చనీయాంశంగా మారింది.నిటీ20 ప్రపంచకప్ సమీపిస్తున్న నేపథ్యంలో యశస్వీ జైస్వాల్ వరుస శతకాలతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇప్పటికే స్థిరపడిన ఈ యువ ఓపెనర్, పొట్టి ఫార్మాట్‌లోనూ తనకు అవకాశం ఇవ్వాల్సిందేనని బ్యాటుతో సమాధానం చెబుతున్నాడు. ఈ దూకుడు కొనసాగితే రానున్న ప్రపంచకప్ జట్టులో అతడికి అవకాశం దక్కే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముంబైలో ఫుట్‌బాల్ మాంత్రికుడు మెస్సీ..



**ముంబై** గోట్ ఇండియా టూర్‌లో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ ఆదివారం ముంబై చేరుకున్నారు. మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా ఇప్పటికే కోల్‌కతా, హైదరాబాద్ నగరాల్లో అభిమానులను ఉర్రూతలూగించిన మెస్సీ, పర్యటన చివరి రోజున దేశ ఆర్థిక రాజధానిలో సందడి చేస్తున్నారు. ముంబై విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించగా, ఫుట్‌బాల్ అభిమానులతో పాటు క్రీడా, సినిమా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు మెస్సీని కలిసేందుకు సిద్ధమయ్యారు.నిహైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో అభిమానుల మనసులు గెలుచుకున్న మెస్సీ, ఆదివారం ముంబైలో మరింత ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముందుగా నగరంలోని ప్రసిద్ధ స్టేడియంలో అభిమానులను కలవనున్న ఆయన, అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ తర్వాత వాంఖడే స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకల్లో పాల్గొని అభిమానులను అలరించనున్నారు.నిసాయంత్రం సమయానికి వాంఖడే స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్‌తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మైదానంలోకి వచ్చి మెస్సీతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడనున్నారు. పెనాల్టీ షూటౌట్, విజేతలు రన్నరప్ జట్లతో ఫోటోషూట్, అభిమానులకు అభివాదం వంటి ఆకర్షణీయ ఘట్టాలు ఈ కార్యక్రమంలో భాగం కానున్నాయి. భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్‌లతో మెస్సీ ప్రత్యేకంగా భేటీ కానున్నాడు.నిఅంతేకాదు, గోట్ ఇండియా టూర్ నిర్వాహకులతో కలిసి మెస్సీ ఫోటోషూట్‌లో పాల్గొని గోట్ కప్‌ను ప్రదానం చేయనున్నారు. చివరగా ముఖ్యమంత్రి మెస్సీతో పాటు ఆయన బృందాన్ని సన్మానించనుండగా, వాంఖడే స్టేడియంలో నిర్వహించే ఈ ఘన కార్యక్రమంతో ముంబైలో మెస్సీ పర్యటన ముగియనుంది. ఫుట్‌బాల్ మాంత్రికుడి ఒక్క చూపు కోసం వేలాది మంది అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తుండగా, ముంబై మరోసారి క్రీడా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం..




**ధర్మశాల,డిసెంబర్ 14, 2025 :**ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ-20లో భారత జట్టు సమష్టిగా రాణించి దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. దక్షిణాఫ్రికా నిర్దేశించిన స్వల్ప స్కోరును టీమిండియా బ్యాటర్లు సునాయాసంగా ఛేదించారు. టీమిండియా కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఏకంగా 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి ఐదు టీ-20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి వెళ్లారు.అంతకు ముందు టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ టీమిండియా బౌలర్లు చెలరేగారు. దక్షిణాఫ్రికాను తక్కువ స్కోరుకే కట్టడి చేశారు. టీమిండియా బౌలర్ల ధాటికి దక్షిణాఫ్రికా బ్యాటర్లు చేతులెత్తేశారు. ఏకంగా 8 మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఒక పక్క వికెట్లు పడుతున్నప్పటికీ ఐదెన్ మార్క్రమ్ (61) మాత్రం ఒంటరి పోరాటం చేశాడు. డోనావన్ (20), నోర్జే (12) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు.చివరకు దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. 118 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు శుభారంభం లభించింది. అభిషేక్ శర్మ (35), శుభ్‌మన్ గిల్ (28) తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించారు. వీరు అవుటైన తర్వాత తిలక్ వర్మ (26 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12) తన వైఫల్యాన్ని కొనసాగించాడు. చివరకు టీమిండియా 15.5 ఓవర్లలోనే 120 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఛేదించింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com